సాక్షి
తెలుగు దినపత్రిక

**Thursday, January 6th, 2011**

# అబ్బుర పరచే ప్రదర్శనలు



బెంగళూరు, న్యూస్‌లైన్ : ఇక్కడి జైన్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూలు 11వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. 'ఆదితహ ఆద్య పర్యాంతం' ఆధారంగా ప్రత్యేక నాటక ప్రదర్శనలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మానవుని పుట్టుక నుంచి అంతరిక్ష ప్రయాణం వరకు ఇమిడి ఉన్న అంశాలతో ప్రదర్శించిన ఈ నాటకం ఆహూతులను ఆకట్టుకుంది. ఇంకా విద్యార్థులు పలు హాస్యభరిత కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిలో కేంబ్రిడ్జి సెల్, డ్యూక్ ఆఫ్ ఎడిన్‌బర్గ్, సాంస్కృతిక ఉత్సవాలు, కళలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, జీవన కళ, సామాజిక పురోభివృద్ధి, రోబోటిక్స్ లాంటి ఎగ్జిబిషన్ స్టాల్స్ ఉన్నాయి. వార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జేజీఐ గ్రూపు చైర్మన్ డాక్టర్ ఆర్. చెన్‌రాజ్ జైన్, స్కూలు సీఈఓ, వింగ్ కమాండర్ కేఎల్. గణేశ్ శర్మ అధ్యక్షత వహించారు.



స్కూలు వార్షికోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు